పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ


గాంధారిలో ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రజకులు, నాయకులు


మద్నూర్‌లోని రజక సంఘం ఆధ్వర్యంలో..


పిట్లంలో..


బీబీపేటలోని రజక సంఘం ఆధ్వర్యంలో..


మాచారెడ్డిలో..


సాత్‌క్యాంపస్‌లో అధ్యాపకుల ఆధ్వర్యంలో..


దోమకొండలో..


దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో..


ఎల్లారెడ్డిలో రజక సంఘం ఆధ్వర్యంలో..

తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచిత పోరాటం చేసిన వీరవనిత ఐలమ్మ అందరికీ ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఆమెకు ఘననివాళులు అర్పించారు. – సాక్షి నెట్‌వర్క్


కామారెడ్డిలోని ఇస్రోజీవాడిలో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి


ఐలమ్మ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు


తాడ్వాయి మండల కేంద్రంలో..


బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం ఆధ్వర్యంలో..


లింగంపేటలో ఐలమ్మ విగ్రహావిష్కరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు


జిల్లా కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఐలమ్మ చిత్రపటానికి నమస్కరిస్తున్న ఎస్పీ సింధు శర్మ


బీర్కూర్‌లో ఐలమ్మ చిత్రపటానికి పాలాభిషేకం


నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో..


సదాశివనగర్‌లో..


శెట్పల్లిసంగారెడ్డి గ్రామంలో..


జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో..

క్లుప్తంగా

రైతుల కృషితో సంఘం అభివృద్ధి



బిచ్కుంద(జుక్కల్) : రైతుల కృషితో పుల్కల్ సంఘం దినదినాభివృద్ధి చెంది లాభాల్లో నడుస్తుందని సంఘం చైర్మన్ భీం పటేల్ అన్నారు. గురువారం సంఘం మహాజన సభ నిర్వహించారు. కార్యదర్శి నివేదిక చదివారు. చైర్మన్ మాట్లాడుతూ రైతులకు ఎన్ని రుణాలైన సంఘం ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. ఎరువులు సొసైటీలో ఉన్నాయన్నారు. కార్యదర్శి సాయి ప్రకాష్, వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మాల్తుమ్మెద యువకుడు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని మాల్తుమ్మెద గ్రామానికి చెందిన ఈటెల సత్యనారాయణ గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. సత్యనారాయణ ప్రస్తుతం పాలెం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఇటీవల రాసి ప్రచురింపజేసిన మృత్తికాశాస్త్ర పుస్తకంను సీఎంకు అందజేశారు. దీంతోపాటు వరద బాధితుల సహాయార్థం రూ. 10 వేల డీడీని సీఎంకు ఆయన అందజేశారు.

డిజిటల్ పరికరాల అందజేత



బాన్సువాడ : పట్టణంలోని చమాన్ స్కూల్ ప్రాథమిక పాఠశాలకు డిజిటల్ పరికరాలను గురువారం పూర్వ విద్యార్థులు అందజేశారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1980–1982 ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థుల్లో ఒకరైన రాజశేఖర్ చౌదరి బాన్సువాడ చమాన్ పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. ఆయన తన చిన్ననాటి స్నేహితులతో కలిసి పరికరాలు అందజేశారు. డిజిటల్ పరికరాలతో పాటు పెన్నులు, టైలు, బెల్టులు, నోటు పుస్తకాలు అందజేశారు. బ్యాచ్‌మేట్లు సత్యనారాయణమూర్తి, రహమాన్, నాగేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, కిష్టయ్య, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఉండి పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్నసంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు తిప్పారం మోహన్‌రెడ్డి తన పదవికి రాజీనామచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఎంసీ వైస్‌చైర్మన్‌రాజిరెడ్డి, షౌకత్‌అలీ, నరేందర్‌రెడ్డి, అఖిల్‌రావు తదితరులున్నారు.

ఎంఈవోకు సన్మానం



బీబీపేట : విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికితీయాలని, వారికి మంచి భవిష్యత్తును అందజేసే బాధ్యత టీచర్లపై ఉందని ఎంఈవో అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టీఎస్ఎస్ఆర్ పాఠశాలలో ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఎంఈవోను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రార్థనకు ప్రాముఖ్యత ఇవ్వాలి



నిజాంసాగర్(జుక్కల్) : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రార్థనకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరై ప్రార్థనకు తగిన ప్రాముఖ్యతను ఇవ్వాలని ఎంఈవో అమర్‌సింగ్ సూచించారు. గురువారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రార్థన సమయానికి ఎంఈవో హాజరయ్యారు. హెచ్ఎం వెంకటరమణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

హనుమాన్ ఆలయానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ విరాళం



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని పురాతన కోదూరు ఆంజనేయ స్వామి దేవాలయానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా రూ. 2 లక్షల విరాళాన్ని గురువారం అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను వేదపండితుడు ఆంజనేయశర్మను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, నర్సింలు, మల్లేశ్, చింతల రమేష్, హన్మండ్ల సురేస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



రాజంపేట : మండలంలోని ఎల్లారెడ్డి పల్లి, కొండాపూర్, ఆర్గొండ గ్రామాలలకు చెందిన లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మండల యూత్ అధ్యక్షులు సల్మాన్, భీమరి శ్యామయ్య, మాశెట్టి శ్రీధర్, బన్సీలాల్, సెక్రటరీ సంజీవ రెడ్డి తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



భిక్కనూరు : మండలంలోని కాచాపూర్‌లో ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ గ్రామాభివృద్ధి అధికారి కామినేని లక్ష్మారెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ గురువారం పరామర్శించారు. ఆయన కుమారుడైన రిజిస్ట్రార్ రమేశ్‌రెడ్డిని పరామర్శించి ఓదార్చారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబోద్దీన్, నేతలు పిప్పిరి వెంకట్ నేతల తదితరులున్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు


పరీక్షలను నిర్వహిస్తున్న వైద్యురాలు

భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏఎన్ఎం హేమలత రక్త పరీక్షలను నిర్వహించారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 152 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. వైద్యులు హరీష్ గౌడ్, దివ్యభారతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్) : మండలంలోని రాంపూర్ గ్రామ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గురువారం రాంపూర్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నిజాంసాగర్ మెడికల్ ఆఫీసర్, సీడీపీవో సౌభాగ్య, తదితరులున్నారు.

భిక్కనూరు : మండలంలోని భాగిర్తిపల్లి, ఇసన్నపల్లి గ్రామల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు కంటి వైద్యుడు రవీందర్ పటేల్ గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని దేమికలాన్, కన్‌కల్, కరడ్‌పల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో 150మంది విద్యార్థులకు గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు హరీష్ గౌడ్, టీచర్లు పాల్గొన్నారు.

రామారెడ్డి : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు వైద్య పరీక్షలను రామారెడ్డి ప్రభుత్వ దవాఖానా పరిధిలోని ఉప్పల్‌వాయి సబ్ సెంటర్‌లో గురువారం నిర్వహించారు. శిబిరంలో రామారెడ్డి వైద్యాధికారి సురేశ్, సిబ్బంది జార్జ్, చంద్రకళ తదితరులున్నారు.

కామారెడ్డి టౌన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. గురువారం జిల్లా కేంద్రంలోని హనుమాన్ మందిర్ జెడ్పీ హైస్కూల్, డ్రైవర్స్ కాలనీలో విజ్ఞాన విద్యాలయంలో 380మందికి పరీక్షలు చేశారు.

గుండెపోటుతో మాజీ ఎంపీపీ అశోక్ పటేల్ మృతి





బిచ్కుంద(జుక్కల్) : మండల మాజీ ఎంపీపీ అశోక్ పటేల్ గురువారం గుండెపోటుతో హఠాత్మరణం చెందారు. స్వగ్రామం రాజుల్లాలో అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందారు. ఆయన మృతి పట్ల గ్రామంలో విషాధాఛాయలు అములుకున్నాయి. బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారు. 2009లో జీపీ ఉపసర్పంచ్‌గా 2013లో రాజుల్లా సర్పంచ్‌గా, 2024 జులై వరకు ఎంపీపీగా కొనసాగారు. ఆయన అంతిమ యాత్రలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే అంతిమయాత్రలో కంటతడిపెట్టారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు శ్రీహరికి గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో నూతన ఎంఈవో దేవేందర్ రావు,పాఠశాల హెచ్ఎం మాన్సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ స్వరూప, మాజీ చైర్మన్ బాల్ నర్సు తదితరులున్నారు.

పంటపొలాల పరిశీలన


రామేశ్వర్‌పల్లిలో పత్తిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

భిక్కనూరు : మండలంలోని రామేశ్వర్‌పల్లిలో పంట పొలాలను శాస్త్రవేత్తలు గురువారం పరిశీలించారు. ఇటీవల కురిసిన వానలకు పత్తి పంటలో చీడపురుగు ఆశించిందని నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రుద్రూరు వ్యవసాయ క్షేత్ర శాస్త్రవేత్తలు కృష్ణ చైతన్య, నరేందర్, దివ్య, మేఘన, జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్, ఏడీఏ అపర్ణ తదితరులున్నారు.

ఎండు తెగులుపై జాగ్రత్తలు అవసరం

బీబీపేట : వాతావరణ మార్పుల వల్ల వరిలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకుతుందని వాటి పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని ఏఈవోలు సంతోష్, రాజేష్, రాఘవేంద్ర అన్నారు. గురువారం మండలంలోని యాడారంలో వరి పొలాలను సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడారు. ఎండు తెగులు నివారణకు స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 9శాతం 100 గ్రాములు లేదా వలిడామైసిన్ 3శాతం ఔ 500 మీ.లీ ఎకరానికి చొప్పున పిచికారి చేసుకోవాలన్నారు. ఆఖరి దఫాగా వేసే ఎరువులు వేసే మూడు రోజుల ముందు లేదా మూడు రోజుల తర్వాత కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 75శాతం ఎ 200 గ్రాములు మరియు (పికక్సీస్ట్రోబిన్,ట్రైసైకలజోల్) 400 మిలీ పిచికారీ చేయాలన్నారు.

విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



గాంధారి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న శనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విండో చైర్మన్ సాయికుమార్ అన్నారు. గురువారం ఆయన విండో గోడౌన్‌లో రాయితీ శనగ విత్తనాల పంపిణీ ప్రారంభించారు. విండోలో 400 బస్తాలున్నాయని, ఒక్కో బస్తాలో 25 కిలోలుంటాయని, బస్తాకు రూ. 2,250 చెల్లించాలన్నారు. విండో వైస్ చైర్మన్ ఉద్దల్ సింగ్ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలి



భిక్కనూరు : విద్యార్థులకు నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని భిక్కనూరు ఎంఈవో రాజగంగారెడ్డి అన్నారు. గురువారం భిక్కనూరు మండల కేంద్రంలో ఎంఈవోగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాజగంగారెడ్డిని మధ్యాహ్న బోజన ఏజెన్సీ నిర్వాహకులు కార్మికులు సన్మానించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు మాచర్ల కిష్టగౌడ్, ప్రధానకార్యదర్శి కూడెల్లి వెంకటేశం తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే 50 మందికి చెక్కులను అందించారు. ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ మహేందర్‌కుమార్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు సాయిబాబా, వినోద్‌గౌడ్ తదితరులున్నారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డల తల్లిదండ్రులు ఆర్థికంగా అండగా ఉంటుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం రైతు వేదిక భవనంలో 94 మందికి చెక్కులు అందజేశారు. ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ సతీష్‌రెడ్డి ఉన్నారు.

షీటీంపై అవగాహన



కామారెడ్డి టౌన్ : షీ టీం, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల వసతిగృహంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పించారు. ఆపదలో ఉంటే తక్షణమే 100 డయల్‌కు కాల్ చేయాలన్నారు. షీటీం సభ్యులు సౌజన్య, భూమయ్య, యాంటీ ట్రాఫిక్ యూనిట్ కానిస్టేబుల్ రాజేందర్, చైల్డ్ వెల్ఫేర్ కౌన్సిలర్ పృధ్వీ తదితరులున్నారు.

రాజంపేట : రాజంపేట మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై సుభాషిణి, సిబ్బంది ప్రభాకర్, శేషాద్రి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి పాల్గొన్నారు.

ఘనంగా దర్గా ఉత్సవాలు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలకేంద్రం గోపాల్‌పేటలో పీరానే పీర్ గౌసే ఆజం దస్తగీర్ హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ దర్గా ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఖాన్ ఖాయే అబిదుల్ హాష్మి పీఠాధిపతి హజ్రత్ మహ్మద్ షరీఫొద్దీన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో దర్గా ఉత్సవాలను నిర్వహించారు. పీఠాధిపతి హజ్రత్ సూఫీ షా మొహమ్మద్ ఖలీల్ హుస్సేన్ షత్తారి ఉల్ ఖాద్రీ హాజరయ్యారు. అన్నదానం చేశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి, మాల్తుమ్మెద దర్గా పీఠాధిపతి మొహమ్మద్ రహీం షత్తారీ ఉల్ ఖాద్రీ పాల్గొన్నారు.

సంక్షిప్తం

అంగన్‌వాడీలో పోషణ సంబురాలు



రామారెడ్డి : పోషణ మాసాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ మాస సంబురాలను నిర్వహించారు. బాలామృతం తీసుకోవడం వల్ల చిన్నారులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, కార్యకర్త ఆకుల సుజాత, అంగన్వాడి ఆయా పాల్గొన్నారు.

28న ఉచిత వైద్య శిబిరం

దోమకొండ : మండల కేంద్రంలోని గడికోట ట్రస్ట్ భవనంలో ఈ నెల 28వ తేదీన ఉచిత వైద్య శిబిర నిర్వహిస్తున్నట్లు ట్రస్టు మేనేజర్ బాబ్జీ తెలిపారు. కామారెడ్డికి చెందిన శ్రీరామ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మాచారెడ్డి : పాల్వంచ మండల అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీని గురువారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బట్ట రాజు, ఉపాధ్యక్షులుగా శంకర్, బాబు, బట్ట నరేష్, ప్రధాన కార్యదర్శి గా అంబల్ల రాజశేఖర్, కోశాధికారిగా గుండెల్లి పరశురామ్, కార్యదర్శులుగా నిమ్మల మహేష్, గుంటి చంద్రశేఖర్, దెబ్బటి రవి, బట్టెంకి బల్ రాం ఎన్నికయ్యారు.

కిసాన్ సంఘ్ మండల కమిటీ ఎన్నిక

రామారెడ్డి : రామారెడ్డి రైతు వేదికలో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నారెడ్డి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రేకులపల్లి రాజిరెడ్డి, బాలయ్య, కార్యదర్శిగా తిరుపతి, కోశాధికారిగా ఎస్ రాంరెడ్డి, సహాయ కార్యదర్శిగా రాజు, సలహాదారులుగా పి భాస్కర్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

కామారెడ్డి రూరల్ : భారతీయ కిసాన్ సంఘం కామారెడ్డి మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొమిరెడ్డి చిన్న అంజన్న(లింగాపూర్), ఉపాధ్యక్షులుగా ద్యావరశెట్టి సాయిలు(తిమ్మక్‌పల్లి), నరాల రవీందర్‌రెడ్డి(ఇస్రోజీవాడి), ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల భాస్కర్(పాతరాజంపేట), సహకార కార్యదర్శిగా కట్ట సతీష్‌రెడ్డి(చిన్నమల్లారెడ్డి) ఎన్నికయ్యారు.

ఫరీదుపేటలో సామూహిక సీమంతాలు

మాచారెడ్డి : పాల్వంచ మండలంలోని ఫరీదుపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. దోమకొండ ప్రాజెక్టు సీడీపీవో పద్మ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషణ మాసాన్ని సద్వినియోగం చేసుకుని పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. సూపర్‌వైజర్ అనసూయ, ఆరోగ్య కార్యకర్త రేణుక, జీపీ కార్యదర్శి లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, వనజ, చంద్రకళ, ప్రసన్న, ఆశ వర్కర్ లక్ష్మి ఉన్నారు.